చరిత్రలో నిలిచిపోయేలా రాష్ట్ర మహాసభలు

-టీయూడబ్ల్యూజే(ఐజేటియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ

ఖమ్మం, ఏప్రిల్ 28 : టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర మూడో మహాసభలు జూన్ మాసంలో ఖమ్మంలో జరగనున్నాయని, ఈ సభలు చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతాయని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం ఖమ్మం నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విరహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మూడో మహాసభలు జూన్‌లో ఖమ్మంలో జరగనున్నాయని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. రాంనారాయణ, అమరవాది రవీంద్ర శేషు, సామినేని మురారి, నలజాల వెంకట్రావు, ఎస్.ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం విద్యార్థులకు వేసవి తరగతులు

బోనకల్లు, ఏప్రిల్ 28: మండలంలోని ముష్టికుంట్ల పాత మజీద్‌లో ముస్లిం విద్యార్థులకు వేసవి తరగతులను ఆదివారం ముస్లిం ఐక్య సంఘం ప్రారంభించింది. అధ్యక్షుడు మౌలానా ముజాహిద్ మాట్లాడుతూ.. అరబ్బీ, ఇస్లాం ధర్మంలోని ప్రాథమిక విషయాలను నేర్పేందుకు ఈ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. బాధ్యులు అబ్దుల్ మజీద్, గౌసుద్దీన్, కరీం, జానిమియా, షేక్ మహబూబ్ పాషా, గాలీబ్, జాకీర్, షాజహాన్, చాంద్‌పాషా, ముస్తఫా పాల్గొన్నారు.

'అలుపెరుగని పోరాటం' పుస్తకావిష్కరణ

వైరా టౌన్, ఏప్రిల్ 28: బోడపట్ల రవీంద్ర అనువదించిన 'అలుపెరుగని పోరాటం' పుస్తకావిష్కరణ సభ ఆదివారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో వైరా స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగింది. సీపీఎం నాయకులు బొంతు రాంబాబు, కోటా ప్రేమ్‌కుమార్, పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత తదితరులు పాల్గొన్నారు.

విలేకరిపై కేసు నమోదు

సారపాక, ఏప్రిల్ 28: ఇసుక వ్యాపారి నుంచి డబ్బులు డిమాండ్ చేసిన ఓ విలేకరిపై ఆదివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక భాస్కర్‌నగర్‌కు చెందిన కైపు రాజశేఖరరెడ్డి ఇసుక రవాణా చేస్తుంటాడు. ఈ క్రమంలో సారపాకకు చెందిన బీఆర్‌కే న్యూస్ ఛానల్ విలేకరి నందమూరి లక్ష్మణ్.. రాజశేఖర్‌రెడ్డిని కలిశాడు. ఇసుక తోలుకోవాలంటే ప్రతిరోజూ తనకు రూ.2 వేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. దీంతో అతడు ఆ విలేకరికి ప్రతిరోజూ డబ్బులు ఇస్తూ ఇసుక రవాణా చేసుకుంటున్నాడు. ఇటీవల 'నువ్వు ఇచ్చే రూ.2వేలు సరిపోవడం లేదు.. ఒకేసారి రూ.లక్ష ఇవ్వాలి' అని బెదిరించడం ప్రారంభించాడు. ఈ వేధింపులు తట్టుకోలేక పోయిన రాజశేఖరరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బూర్గంపహాడ్ ఎస్సై సుమన్.. విలేకరి నందమూరి లక్ష్మణ్‌పై కేసు నమోదు చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ లాల్ మియ** S/o : పైదులు సాహెబ్, వయస్సు : 48సం॥లు,**నివాసం** : ఇ.నెం. 3-27, సిరిపురం (కె.జి) గ్రామం, వైరా మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో చేరిన ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్, సిరిపురం (కె.జి) గ్రామపంచాయితీలో చేరిన సిరిపురం (కె.జి) గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన గృహ సహిత నివేశన స్థలము విస్తీర్ణము :122.5 చ॥గ॥ =102-42 చ॥మీ॥, అందు గల ఇ.నెం. 4-57/1, Assessment No.434, **డాక్యుమెంట్ నెం. 889/2024** గా గల గృహము యొక్క ఆర్‌సీసీ నిర్మాణ వైశాల్యం : 345.0 చ॥అ॥ మరియు ఎసిసి బిల్డింగ్ మరియు లెట్రిన్ బాత్‌రూమ్ యొక్క నిర్మాణ వైశాల్యం 153.00 చ॥అ॥ లు అట్టి గృహము యొక్క వయస్సు : 10సం॥లు, వార్షిక అద్దె రూ.6000/- లు విద్యుత్ సర్వీసు మీటరు గ్రామపంచాయితీ వారినీటి పంపు యుక్తముగాగల స్థిరాస్తి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : దొడ్డా భద్రయ్య గారి గృహము (ఆస్తి కొలత : 63 అ॥), **పడమర** : జాన్ సాహెబ్ గారి ఖాళీ స్థలము (ఆస్తి కొలత : 63 అ॥), **ఉత్తరం** : మట్టూరి సూర్యం గారి ఖాళీ స్థలము (ఆస్తి కొలత : 17.5అ॥), **దక్షిణము**: సిరిపురం నుండి నెమలి వెళ్లు ఆర్ & బి రోడ్డు, (ఆస్తి కొలత : 17.5అ॥)

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రాగం విజయలక్ష్మి**, W/o : **కృష్ణారావు, వయస్సు** : 31సం॥లు, వృత్తి : గృహిణి, **నివాసం** :అన్నారుగూడెం గ్రామం, తల్లాడ మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామపంచాయితీ, అన్నారుగూడెం రెవిన్యూ గ్రామంలోని గల విస్తీర్ణము : 277-00చ॥గ॥ సమానమగు 231-57 చ॥మీ॥ నివేశన స్థలము, **డాక్యుమెంట్ నెం. 909/2022** సదరు స్థలంలో 1-162 నెంబరు గల ఆర్‌సిసి బిల్డింగ్ వైశాల్యం: 144-00 చ॥అ॥ మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : దారి, **పడమర**: గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : రాగం కృష్ణారావు గారి స్థలము, **దక్షిణము**: రాగం కుమారి గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోత్ సర్వన్**, S/o : **లకపతి, వయస్సు** : 25సం॥లు, **నివాసం** : ఇ.నెం. 4-69/1, భద్రుతండ గ్రామం, ఏన్కూరు మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్ ఏన్కూరు మండల పరిషత్, భద్రుతండ గ్రామపంచాయితీ పరిధిలో చేరిన నాచారం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన భద్రుతండ గ్రామంలోని గల గృహ సహిత నివేశన స్థలము విస్తీర్ణము : 452-22 చ॥గ॥=378-10చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం. 998/2024** అందుగల ఇంటి నెం. 4-69/2, అసెస్మెంట్ నెం. 103గా గల గృహము యొక్క ఆర్‌సీసీ నిర్మాణ వైశాల్యం : 1221.00 చ॥అ॥, అట్టి గృహమునకు గల విదుత్ సర్వీసు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ.8,000/- గృహము యొక్క వయస్సు: 10 సం॥అ॥, అట్టి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు** : గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర** : ధారావత్ చందులాల్ గారి ఖాళీ స్థలము, **ఉత్తరం** : బానోత్ వీరయ్య గారి గృహము, **దక్షిణము**: బానోత్ దేవి గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రజల చూపు.. బీఆర్ఎస్ వైపు

- గ్యారెంటీలను గాలికొదిలేసిన కాంగ్రెస్‌పై గుర్రు
- నేడు తల్లాడలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో
- పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలి
- అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర పిలుపు

సమావేశంలోమాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు

సత్తుపల్లి, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థినైన తన గెలుపు కోసం పార్టీ అధినేత కేసీఆర్ సోమవారం జిల్లాకు రానున్నారని, తల్లాడలో రోడ్ షో నిర్వహిస్తారని నామా నాగేశ్వరరావు చెప్పారు. కేసీఆర్ రోడ్ షోను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తల్లాడ మండలం నారాయణపురంలో పార్టీ నాయకుడు రెడ్డెం వీరమోహనరెడ్డి నివాసంలో సోమవారం నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ రోడ్ షోకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆరు గ్యారంటీల సంపూర్ణ అమలును కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని, నమ్మి ఓట్లేసిన తమను మోసగించిందని ప్రజలు తీవ్ర అసంతృప్తితో-ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. అందుకే, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు, బీఆర్ఎస్‌ను ఆదరించేందుకు ఎదురు చూస్తున్నారని అన్నారు. అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు గుర్రుగా ఉన్నారని, బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. నాయకులు రెడ్డెం వీరమోహనరెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, దిరిశాల దాసూరావు, బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతి తదితరులు పాల్గొన్నారు.

హాజరైన నాయకులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేంసూరు: గురువులతో ఆనాటి విద్యార్థులు

తిరుమలాయపాలెం: పిండిప్రోలులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేంసూరు, ఏప్రిల్ 28: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 బ్యాంచ్ పదోతరగతి విద్యార్థులు, వారి కుటుంబీకుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఇదే పాఠశాలలో జరిగింది. ఒకప్పటి విద్యార్థులైన వీరు.. ఆ వయసులోకి వెళ్లి, నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ గురువులైన చెంచురెడ్డి, సలీం, సూర్యనారాయణను శాలువాలు, పూలమాలతో సత్కరించి పాదాభివందనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు దమ్మాలపాటి రవి, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు ఎలపతిరెడ్డి (హైదరాబాద్‌లో నోస్ డైరెక్టర్), ధని శ్రీనివాసరావు (డీఎస్ఆర్ ఇన్ఫో యాజమాన్య సభ్యుడు), లక్ష్మయ్య (బెంగుళూరులోని నారాయణ-చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్) తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 28: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2004-2005 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అదే పాఠశాలలో జరిగింది. ఇరవై ఏళ్ల క్రితం కలిసి చదువుకుని, ఎక్కడెక్కడో స్థిరపడిన స్నేహితులు ఇలా కలుసుకున్నారు. నాటి మధురానుభూతులను పంచుకున్నారు. అప్పటి చిలిపి చేష్టలు, అల్లరి పనులు, టీచర్లతో దెబ్బలు.. ఇలా అన్నీ గుర్తుచేసుకుని సంబురపడ్డారు. ప్రస్తుతం ఎవరెవరు.. ఏమేం చేస్తున్నారో చెప్పుకున్నారు. కుటుంబ విషయాలు పంచుకున్నారు. ఆనాటి తమ ఉపాధ్యాయులను సన్మానించారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని నిర్ణయించారు.

మధిరలో 'బట్టల బ్యాంక్'..!

మధిర, ఏప్రిల్ 28: బట్టల బ్యాంక్..! ఈ పేరు విన్నారా..? మధిరలోని ఆజాద్ రోడ్డులో ఇది ఉంది. 'మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల పంపిణీ కేంద్రం' పేరుతో ఈ బట్టల బ్యాంకును లంకా కొండయ్య ఏర్పాటు చేశారు. ఈయన వృత్తిరీత్యా ఆరోగ్య పర్యవేక్షకుడు, ప్రవృత్తిరీత్యా సామాజిక సేవకుడు. ఈయన ఎక్కడెక్కడి నుంచో పాత/కొత్త వస్త్రాలను సేకరిస్తుంటారు. కొందరైతే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ వద్దనున్న పాత/కొత్త వస్త్రాలను లంకా కొండయ్యకు అందిస్తుంటారు. ఇలా సేకరించిన వీటిని పేదలకు పంపిణీ చేస్తుంటారు. ఆదివారం రోజున ఇలాగే కొందరికి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మధిర చుట్టుపక్కల ప్రాంత ప్రజలు అనేకమంది మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి వస్త్రాలను తనకు అందిస్తున్నారని చెప్పారు. లంకా సేవా ఫౌండేషన్ వలంటీర్లు పాల్గొన్నారు.

'పేట' కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

- ఎంపీ అభ్యర్థి కార్నర్ మీటింగ్‌కు తుమ్మల వర్గం డుమ్మా
- అదే బాటలో నడిచిన పాత కాంగ్రెస్ నాయకులు
- 26న సొంతింట్లో 'పేట' ఎమ్మెల్యే జారే ప్రత్యేక విందు
- పొంగులేటి, రామసహాయం వర్గీయులకు ప్రత్యేక ఆహ్వానం
- తమను అవమానించారంటూ తుమ్మల వర్గం, కాంగ్రెస్ నేతల అసంతృప్తి
- తాజాగా టీడీపీ నేతలతో కలిసి అల్లిపల్లిలో రహస్య సమావేశం

అల్లిపల్లిలో సమావేశమైన కాంగ్రెస్‌లోని తుమ్మల వర్గం నేతలు, పాత కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట/అశ్వారావుపేట, ఏప్రిల్ 28: అశ్వారావుపేట కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. దమ్మపేట, అశ్వారావుపేటల్లో ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌ను బహిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కొందరు ముందే నిర్ణయించుకున్నారు. దానిని అమలు చేసి చూపించారు. కాంగ్రెస్‌లోని తుమ్మల వర్గం నేతలు, పాత కాంగ్రెస్‌లోని మరికొంతమంది నాయకులు, టీడీపీ నాయకులు దమ్మపేట మండలం అల్లిపల్లిలోని ఒక నాయకుడి ఇంట్లో సమావేశమైనట్లు తెలిసింది. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కేవలం మంత్రి శ్రీనివాసరెడ్డి వర్గానికే ప్రాధాన్యమిస్తున్నారని ఆ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. గ్రామాల్లోని ఎమ్మెల్యే జారే, మంత్రి పొంగులేటిల ప్రధాన అనుచరులకు మాత్రమే ప్రాధాన్యమిస్తూ కాంగ్రెస్‌లోని తుమ్మల వర్గ నాయకులను, పాత కాంగ్రెస్ నాయకులను పక్కన పెడుతున్నారని వాపోయినట్లు తెలిసింది. తమవర్గంలోని నాయకుల మాట ప్రకారమే పని చేయాలంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జారే ఆదినారాయణలు అధికారులకు సైతం ఆదేశాలిచ్చినట్లు చెప్పుకొని ఆందోళన వెళ్లగక్కుకున్నారు. ఈ నెల 26న దమ్మపేట మండలం వడ్లగూడెంలో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశం అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.. గండుగులపల్లిలోని తన ఇంట్లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారని, దీనికి తన వర్గం వారితోపాటు మంత్రి పొంగులేటి, ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి వర్గాల నాయకులను మాత్రమే ఆహ్వానించుకున్నారని, తమను ఆహ్వానించకుండా అవమానించారని చర్చించికున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా అల్లిపల్లిలో సమావేశమైన అసంతృప్త నేతల్లోని కొందరు.. దమ్మపేట, అశ్వారావుపేట కార్నర్ మీటింగులకు హాజరవడం కొసమెరుపు. ఈ నేపథ్యంలో ఈ వర్గ విభేదాలు ఎటువైపు దారితీస్తాయోనని నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఇదే అశ్వారావుపేటలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ నిర్వహించిన స్థలంలోనే రఘురాంరెడ్డి కూడా ఆదివారం మీటింగ్ నిర్వహించారు. కానీ ఈ మీటింగ్‌కు ప్రజల హాజరు అంతంతమాత్రంగానే ఉంది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★ I, **DALAPATHI SRINIVASAA RAJU** CHANGED MY NAME AS **DALAPATHI SRINIVASA RAJU** S/o. Dalapathi Nancharaiah, R/O. H.No.4-196, Koyagudem, Tekulapally, - 507123, BK DIST.
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ముసలిమడుగులో వైద్య శిబిరం

వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

వైరా రూరల్, ఏప్రిల్ 28: మండలంలోని ముసలిమడుగు గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీకృష్ణ ఎమెర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు నిర్వహించారు. దీనిని హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ కళ్యాణపు రమేష్ ప్రారంభించారు. డాక్టర్ దుర్గాసురేష్, డాక్టర్ కిరణ్, డాక్టర్ అగ్ని విష్ణు, డాక్టర్ కె.కిషోర్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ జి.ప్రేమ్‌కుమార్, డాక్టర్ కవిత, డాక్టర్ ముకుంద వైద్య పరీక్షలు చేసి, మందులు ఇచ్చారు. స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం మాజీ చైర్మన్ చింతనిప్పు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు వెంకటరెడ్డి మృతి

నివాళి అర్పిస్తున్న పువ్వాడ నాగేశ్వరరావు

సంగబత్తుల (ఫైల్)

కూసుమంచి, ఏప్రిల్ 28: మండలంలోని గైగోళ్లపల్లి గ్రామస్తుడు, సీపీఐ సీనియర్ నాయకుడు సంగబత్తుల వెంకటరెడ్డి(93) ఆదివారం ఉదయం మృతిచెందారు. ఆయన రెండు దఫాలపాటు సర్పంచ్‌గా పనిచేశారు. ఆయనకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని సీపీఐ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, దండి సురేశ్, మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్ రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు, గుండెపొగు మల్లేశ్, రామాంజనేయులు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

సండ్ర నివాళి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 28: బీఆర్ఎస్ స్థానిక నాయకుడు వనమా వాసు సతీమణి ఉమాదేవి(45) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సందర్శించి, పూలమాల వేసి నివాళి అర్పించారు. వాసును, కుటుంబీకులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పార్టీ నాయకులు మల్లూరు అంకమరాజు, యాగంటి శ్రీనివాసరావు, దొడ్డా శంకర్‌రావు, శీలపు రెడ్డి హరికృష్ణారెడ్డి, మట్టా ప్రసాద్, మదార్, వల్లభనేని పవన్, కొత్తగుండ్ల అప్పారావు, మరికంటి శ్రీను ఉన్నారు.

కార్యకర్తలే నా బలం.. ధైర్యం : నామా

సమావేశంలో మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు

పాల్వంచ, ఏప్రిల్ 28 : కార్యకర్తలకు ఏ చిన్న కష్టం వచ్చినా అండగా ఉంటానని, కార్యకర్తలే నా బలం.. ధైర్యం అని, రెండుసార్లు నన్ను పార్లమెంట్‌కు ఆశీర్వదించారని, మూడోసారి కూడా ఆశీర్వదించి పంపిస్తే జిల్లాను మరింత అభివృద్ధి చేస్తానని ఖమ్మం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. పాల్వంచలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన మాట్లాడారు. అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే జిల్లా వాణిని పార్లమెంట్ సాక్షిగా వినిపిస్తానని, తెలంగాణ, జిల్లా ప్రయోజనాలు కాపాడుతానని అన్నారు. ఆరు గ్యారెంటీలతో అందరినీ మోసం చేసిందని, ప్రజలు మళ్లీ కాంగ్రెస్ మాయమాటలు నమ్మే రోజులు లేవని, కాంగ్రెస్‌కు, బీజేపీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో కిలారు నాగేశ్వరరావు, శ్రీరాంమూర్తి, విశ్వనాథం, నాయుడు, యాకేష్, బాలకృష్ణ, వీరన్న, మధు, సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, ప్రకాష్, మేదరమెట్ల వెంకటేశ్వర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

యువ రైతు దుర్మరణం

చింతకాని, ఏప్రిల్ 28: మండలంలోని నాగులవంచ గ్రామ యువ రైతు తుమ్మలపల్లి వెంకట్రావు(40) ఆదివారం ప్రమాదవశాత్తూ వ్యవసాయ బావిలో జారిపడి మృతిచెందాడు. ఎస్సై షేక్ నాగుల్‌మీరా తెలిపిన వివరాలు... తుమ్మలపల్లి వెంకట్రావు తన సుబాబుల్ వ్యవసాయ క్షేత్రానికి నీరు పారించేందుకు ఆదివారం ఉదయం వెళ్లాడు. మధ్యాహ్నం వరకు కూడా ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు పొలం వద్దకు వెళ్లారు. ఎక్కడా కనిపించకపోవడంతో వ్యవసాయ బావి వద్దకు వెళితే.. నీటిలో విగతుడిగా కనిపించాడు. ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోవచ్చని, ఈత రాకపోవడంతో మృతిచెంది ఉండవచ్చని కుటుంబీకులు భావిస్తున్నారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి ఎస్సై నాగుల్‌మీరా తరలించారు. వెంకట్రావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

'మతతత్వ పార్టీలను ఓడించాలి'

పాల్వంచ, ఏప్రిల్ 28 : మతతత్వ పార్టీలను ఓడించేందుకు ప్రజలు సిద్ధం కావాలని బహుజన ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ దేవదానం పిలుపునిచ్చారు. పాల్వంచలోని బహుజన ఐక్య వేదిక కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీపాద సత్యనారాయణ, రాంచందర్, రెహమాన్, శ్రీను, హుస్సేన్, నబీ సాహెబ్, మూర్తుజా పాల్గొన్నారు.

రామయ్యకు సువర్ణ పుష్పార్చన

భద్రాచలం,